క్లుప్తంగా

కుళాయి పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో మంచినీటి సౌకర్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. కొళిగాం గ్రామంలో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు పనులకు సోమవారం భూమిపూజ చేశారు. సర్పంచ్ సంతోష్ మండలా, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారిగా సత్యనారాయణ



ఇచ్ఛాపురం రూరల్: మండల వ్యవసాయాధికారిగా పూజారి సత్యనారాయణ సోమవారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు మండల వ్యవసాయాధికారిగా పనిచేసిన తారపురెడ్డి భార్గవి ఉన్నత చదువుల కోసం వెళ్లిపోవడంతో సోంపేట ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌లో ఏవోగా పనిచేస్తున్న సత్యనారాయణను ఏవోగా నియమించారు.

నేడు అప్పయ్యదొర వర్ధంతి

వజ్రపుకొత్తూరు: దివంగత మాజీ ఎంపీ హనుమంతు అప్పయ్యదొర వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం బెండిగేటు వద్ద నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు బెండిగేటు బైపాస్ ఫ్లైఓవర్ వద్ద ఉన్న దొర విగ్రహానికి మంత్రి సీదిరి అప్పలరాజు పూలమాల వేసి నివాళులర్పిస్తారన్నారు.

భూహక్కు పత్రాలు పంపిణీ

కంచిలి: భూహక్కు పత్రాలతో భూయజమానులతోపాటు వారి ఆస్తికి మరింత రక్షణ ఏర్పడుతోందని తలతంపర సర్పంచ్ జగబందు దొలాయి, ఎంపీటీసీ సభ్యుడు బృందావన్‌సాహులు అన్నారు. తలతంపర పంచాయతీ పరిధిలోని 150 మంది రైతులకు మంజూరైన భూహక్కు పత్రాలను పంపిణీ చేశారు.

ఎరువుల వాడకంపై దృష్టిపెట్టాలి



పొలంబడి నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

సోంపేట: ఖరీఫ్ సీజన్‌లో వరి పంటకు ఆశించే చీడపీడల నివారణ, ఎరువుల వాడకంపై రైతులు ప్రత్యేక దృష్టిపెట్టాలని వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి అన్నారు. డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని పాలవలస రైతు భరోసా కేంద్రం పరిధిలోని వ్యవసాయక్షేత్రంలో సోమవారం నిర్వహించారు.

నాయీబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఏర్పాటు

వజ్రపుకొత్తూరు: పూండి–గోవిందపురం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పాటైంది. సోమవారం పూండిలో ఎన్నిక ప్రక్రియ జరగ్గా.. అధ్యక్షుడుగా లావేటి శంకరరావు, ఉపాధ్యక్షుడుగా పి.రమణ, కార్యదర్శిగా రాళ్లపేట చంద్రయ్య, కోశాధికారిగా ఎ.చిన్నారావు ఎన్నికయ్యారు.

నేడు అక్కుపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యానాయుడు సోమవారం తెలిపారు. మంత్రి సీదిరి అప్పలరాజు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

ఉపాధ్యాయులను గౌరవించాలి



సత్కారం పొందిన ఉపాధ్యాయులు

సోంపేట: ఉపాధ్యాయులను ప్రతిపౌరుడు గౌరవించాలని ఐఎఫ్‌ఎస్‌ఎస్‌ఎస్ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బారువ పూర్వవిద్యార్థి సంఘభవనం వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బారువ గ్రామంలోని సుమారు వంది మంది ఉపాధ్యాయులను దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

రీ సర్వేను సద్వినియోగం చేసుకోండి

వజ్రపుకొత్తూరు: జగనన్న భూ హక్కు–భూ రక్ష పథకంలో చేపడుతున్న భూముల రీసర్వేను రైతులు సద్వినియోగ చేసుకోవాలని తహసీల్దార్ బి.అప్పలస్వామి అన్నారు. బెండి పంచాయతీ మహదేవిపురం గ్రామంలో రైతులతో సోమవారం గ్రామ సభ నిర్వహించారు.

సంక్షేమ పథకాలతో చరిత్ర సృష్టించాం

- మంత్రి సీదిరి అప్పలరాజు
- పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



నెమలి గ్రామంలో అరుగుపై కూర్చొని సమస్యలు వింటున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ రెండో వార్డులో కౌన్సిలర్ బడగల సుజాత అధ్యక్షతన జరిగిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే సంక్షేమ పథకాల నగదును జమ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముందు వ్యక్తిగతమైన అభివృద్ధి జరగాలన్నారు. అన్నివర్గాలకు న్యాయం చేయలనే గొప్ప ఉద్దేశంతో సీఎం జగన్ పథకాలను సృష్టించారని.. వీటిని ఏ ఒక్కరు వచ్చినా కదిపించలేరన్నారు. ఒక్కో నెలలో ఒక్కో రంగానికి చెందిన వారికి ఆయా పథకాలు అందుతున్నాయని.. ఇలా ఏడాది మొత్తం రాష్ట్రంలో సందడి వాతావరణ కనిపిస్తోందన్నారు.

అరుగుపై కూర్చొని.. సమస్యలు వింటూ..

రెండో వార్డు అడవికొత్తూరు, నెమలి, కోసంగిపురం, నారాయణపురంలో మంత్రి అప్పలరాజు పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు ఇంటి అరుగులపై కూర్చొని ప్రజల కష్టాలను, సమస్యలను విన్నారు. నెమలి, నారాయణపురం గ్రామాలకు జాతీయ రహదారి కారణంగా వస్‌వేతో చాలామంది ప్రమాదాలకు గురవుతున్నారని సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే నెమలిలో మంచినీటికి ఇబ్బందులు పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని పలువురు మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీంతో మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, కమిషనర్ నాగేంద్రకుమార్‌ల సమక్షంలో బోరు మంజూరు చేయాలని ఆదేశించారు. అడవికొత్తూరు గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, దత్తాత్రమానికి సీసీ రోడ్డు వేయాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా అన్నీ పరిష్కరిస్తామని మాటిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ఎం.సురేష్‌బాబు, బి.కృష్ణారావు, వార్డు కౌన్సిలర్ బడగల సుజాత, పార్టీ జిల్లా కార్యదర్శి బడగల బళ్లయ్యానాయుడు, వార్డు ముఖ్యనాయకులు బిరాటి వల్లభ, వల్లభ వైకుంతరావు, నాయకులు డబ్బీరు భవానీశంకర్, శంకర్‌పండా, బెల్లాల శ్రీనివాసరావు, సనపల సింహాచలం, గుజ్జు జోగారావు, జోగి సతీష్, బల్ల శ్రీను, దున్న సత్యం, శిష్టు గోపి, బోనెల రాము, సవర సోమేష్, బమ్మిడి సంతోష్, గౌరీ త్యాడి, రోణంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల వర్తింపు

- టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి
- ఎలమంచిలిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



లబ్ధిదారులకు బ్రోచర్లను అందజేస్తున్న దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: అర్హులందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం వర్తింపజేస్తోందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. ఎలమంచిలి గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, చేకూరిన లబ్ధిని వివరించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు వర్తించలేదనే ఫిర్యాదు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, జిల్లా రైతు సమాఖ్య సభ్యుడు కవిటి రామరాజు, సర్పంచ్‌లు కవిటి అమ్ములమ్మ, నూక సత్యరాజ్, సుకరి జనార్దన, తర్ర కామినాయుడు, ఆర్.శివారెడ్డి, అక్కురాడ సురేష్, ఎంపీటీసీ సభ్యుడు హనుమంతు గోవిందరావు, పూజారి సత్యం, జేసీఎస్ ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, హనుమంతు దాలయ్య, వీఆర్వో సూర్యనారాయణ పాల్గొన్నారు.

మహిళను దూషించిన కేసులో జరిమానా

టెక్కలి రూరల్: శ్యాంసుందరాపురం గ్రామానికి చెందిన మహిళ దవళ రాజారత్నంపై అదే గ్రామానికి చెందిన గొల్లపల్లి మోహనరావు, గొల్లపల్లి కృష్ణ, జి.సంతోష్, విన్వల శ్రీనులు 2018వ సంవత్సరంలో అమె ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెను దూషించడంతోపాటు చేతులతో దాడి చేశారు. దీనిపై అప్పట్లో ఆమె టెక్కలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ముద్దాయిలపై నేరం రుజువు కావడంతో ఒకొక్కరికీ రూ.2 వేలు చొప్పున జరిమానా విధిస్తూ టెక్కలి జూనియర్ సివిల్‌జడ్జి ఎస్‌హెచ్‌ఆర్ తేజ చక్రవర్తి మల్ల తీర్పు చెప్పినట్టు టెక్కలి ఎస్‌ఐ రామకృష్ణ సోమవారం తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమం వర్తింపు

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి



పింఛన్లను అందజేస్తున్న దువ్వాడ వాణి

సంతబొమ్మాళి: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద కొత్తగా మంజూరైన 389 పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకెళ్తున్నారన్నారు. ప్రతిఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, ఎంపీడీవో ప్రేమలీల పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటర్ల జాబితా తయారీ



కంచిలి: కొనకలో సర్వే ప్రక్రియ పరిశీలిస్తున్న అధికారులు

కంచిలి: పకడ్బందీగా ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ చేపట్టాలని నియోజకవర్గ డిలేషన్స్ ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో ఐ.వి.రమణ సిబ్బందికి సూచించారు. కొనక గ్రామంలో ఆయన సోమవారం పర్యటించారు. అక్కడ ఇంటింటికీ వెళ్లి మరణించిన ఓటర్ల తొలగింపుపై ఆరా తీశారు. ఓటర్ల తొలగింపు ప్రక్రియను చాలా అప్రమత్తంగా చేపట్టాలని, అన్ని ఆధారాలు పరిశీలించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి సర్వేశ్వరరావు, రెవెన్యూ, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.

ఓటర్ల సర్వే పరిశీలన

ఇచ్ఛాపురం రూరల్: ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకత ఉండాలని నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న డీఎల్‌పీవో ఇప్పిలి వెంకటరమణ అన్నారు. సోమవారం బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన అనంతరం లొద్దపుట్టి పోలింగ్ కేంద్రం పరిధిలోని బీఎల్‌వోలు ఓటర్ల జాబితా సర్వే చేసిన విధానాన్ని ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు, ఓటర్ల నమోదు, తొగింపు, బదిలీ వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరణించిన వారి ఓట్లకు సంబంధించి కుటుంబ సభ్యులతో దరఖాస్తు చేయించి వాటిని తొలగించాలన్నారు. ఆయన వెంట నియోజకవర్గ ఎన్నికల ఉప తహసీల్దార్ బలివాడ శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి పి.సురేష్ ఉన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



గణితావధాని తిరుపతిరావును సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి రత్తకన్న గ్రామంలోని వినాయక విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మడ్డు తిరుపతిచే గణిత ద్వాదశావధానం చేశారు. గణితమంటే భయపడ వద్దని విద్యార్థులకు సూచించారు. అనంతరం తిరుపతి మాస్టార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోకిల, కృష్ణారావు, హెచ్‌ఎం తిరుపతి రావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా సంబరం



ఖోఖో పోటీలో బాలికలు

ఇచ్ఛాపురం రూరల్: మండపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల స్థాయిలో క్రీడా పోటీలు ఉత్సాహంగా సోమవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన అండర్ 14, 17 ఏళ్లలోపు బాల బాలికలు పాల్గొన్నారు. తొలిరోజు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్ పోటీలను నిర్వహించారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మలు పోటీలను ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ పిట్ట శశిరేఖ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, పిట్ట మామయ్య, ప్రధానోపాధ్యాయులు జాడు ప్రకాశరావు, పీడీ కొయ్య పద్మనాభం పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి కొయ్యడూరు యువకులు



మంత్రి అప్పలరాజు సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

కాశీబుగ్గ:

మందస మండలం కొండలోగాం పంచాయతీ కొయ్యడూరు గ్రామానికి చెందిన పలువురు గిరిజన యువకులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పలాసలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో వీరంతా సోమవారం పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

జిల్లా స్థాయి ఉత్తమ గురువులు వీరే..



శశిభూషణ గౌడ ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్ (జెడ్పీహెచ్‌స్కూల్ ఈదుపురం, ఇచ్ఛాపురం

బి.చిన్నారావు ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్ (జెడ్పీ హెచ్‌స్కూల్ నిమ్మాడ, కోటబొమ్మాళి

జె.స్వప్న సెకెండరీ గ్రేడ్ టీచర్ (ఎంపీ యూపీ స్కూల్ ఎంఎస్‌పల్లి, కంచిలి

బి.శంకరరావు వ్యాయామ ఉపాధ్యాయులు (ప్రభుత్వ ఉన్నత పాఠశాల పలాస)

బి.ఆదిశేషు వ్యాయామ ఉపాధ్యాయిని (జెడ్పీజీహెచ్‌స్కూల్ టెక్కలి)

కె.సుహాస్ చంద్ సెకెండరీ గ్రేడ్ టీచర్ (ఎంపీయూపీ స్కూల్ తోటపూరు, ఇచ్ఛాపురం)

ఘనంగా సింహద్వారం ప్రతిష్ట

కవిటి: జి.కరాపాడులోని రామలింగేశ్వర ఆలయ సింహద్వార ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా రామలింగేశ్వరస్వామికి ఏకాదశరుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సింహద్వారాన్ని ప్రతిష్ఠించారు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వీఆర్వో మృతి



చిన్నారావు(ఫైల్)

కోటబొమ్మాళి: చిన్నసాన పంచాయతీ వీఆర్వో బోకర చిన్నారావు (49)గుండెపోటుతో సోమవారం ఇంటి వద్దనే మృతిచెందారు. ఈయన స్వగ్రామం కోటబొమ్మాళి మండలం కిష్టపురం. మృతునికి భార్య వెంకటరత్నం, కుమారుడు ఈశ్వరరావు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్నారావు మృతితో గ్రామంలో విషాదం నెలకుంది. డిప్యూటీ తహసీల్దార్ ఆర్.మధు, ఆర్ఐ శివరామక్రిష్ణ, వీఆర్వోలు బమ్మిడి కూర్మారావు, బి.విశ్వనాథం, టి.రాము, కె.దాలెప్ప తదితరులు చిన్నారావు మృతదేహానికి నివాళులర్పించారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



బలరాంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రామారావు

ఇచ్ఛాపురం రూరల్: మండపల్లి మాజీ సర్పంచ్ బర్రి బలరాంరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. దీంతో అతని కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ నర్తు రామారావు సోమవారం పరామర్శించారు. బలరాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలకృష్ణాపురంలో గుండెపోటుతో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త బోరుబద్ర సీతారాం కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. ఆయన వెంట సీడాప్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్లు సాడి శ్యామ్‌ప్రసాద్, దుక్క లోకేశ్వరరావు ఉన్నారు.

క్రీడలపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న దేవదాస్‌రెడ్డి

కంచిలి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టిసారించాలని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మకరాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో మండలస్థాయిలో ఆడుదాం ఆంధ్రా క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఎంఈవో–1 ఎస్.శివరాంప్రసాద్, స్థానిక పెద్దలు తమలరాల శోభన్‌బాబు, టి.వి.రమణ పాల్గొన్నారు.

వర్షాల కోసం చంద్రశేఖరస్వామికి జలాభిషేకం

కవిటి: వర్షాలు కురువాలని ఆకాంక్షిస్తూ కవిటి ఉద్దానం ప్రాంత వాసులు పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా కవిటిలోని చంద్రశేఖరస్వామికి రెండు రోజులుపాటు విశేష పూజలు చేశారు. సోమవారం కవిటి, కొత్తూరు, గొండ్యాలపుట్టుగ, రామయ్యపుట్టుగ, ప్రగడపుట్టుగ గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారికి జలాభిషేకాలు చేసి మొక్కులు చెల్లించారు.


యువతి కుటుంబానికి ఆర్థిక సాయం

కాశీబుగ్గ: సరియాపల్లి గ్రామం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువతి కల్యాణి కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం అందించారు. కల్యాణి పనిచేసిన శ్రీకృష్ణ ఆస్పత్రి, ఫిజియోథెరఫీ విభాగానికి చెందిన సిబ్బంది రూ. 80 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని ఆమె కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. 19వ వార్డు కౌన్సిలర్ శిష్టు బృందావతి, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శిష్టు గోపి ఉన్నారు.

మహాత్ముల గొప్పతనాన్ని అధ్యయనం చేయాలి

టెక్కలి: మహాత్ముల గొప్పతనాన్ని నేటి యువత అధ్యయనం చేయాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరావు అన్నారు. కళాశాలకు చెందిన మహిళా అభివృద్ధి కమిటీ, కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో 'భారతీయ వైజ్ఞాన వైభవ అభివృద్ధిలో మహిళల పాత్ర' అనే అంశంపై సోమవారం సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డి.ప్రణయ పాల్గొన్నారు.

వైద్యాధికారి మృతికి సంతాపం



ఎస్.కె.సామ్‌దానీ బాషా (ఫైల్)

వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ ఎస్.కె.సామ్‌దానీ బాషా (49) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. అనారోగ్యానికి గురై కొంతకాలంగా సెలవులో ఉంటూ స్వగ్రామమైన నెల్లూరులో చికిత్స పొందుతున్నారు. వైద్యాధికారి మృతికి తోటి వైద్యాధికారి కనిష్క, సీహెచ్‌ఓ చక్రధర్, సిబ్బంది సంతాపం తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ జంట పట్టణాలను కలిపే కేటీ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మంగళవారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు లయన్ ఇన్‌స్పెక్టర్ గార రాజారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం పది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు చేపలమార్కెట్, ఉదయపురం, పురుషోత్తపురం, సూదికొండ, శివాజీనగర్, సాయికాలనీ, వివేకానంద కాలనీ పరిసర ప్రాంతాలకు కరెంటు ఉండదని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.